# CLCI BIBLE COLLEGE

Christianpet - NIDUBROLU

# పరలోకపు తాళపు చెవుల ఉపయోగము మరియు ఒప్పుకోలు
## (The Office of the Keys and Confession)

## A. పరలోకపు తాళపు చెవులు-The Office of the Keys

### 1. పరలోకపు తాళపు చెవులవలన ఉపయోగమేమి?

**(What is the Office of the Keys?)**

పరలోకపు తాళపు చెవులవలన ఉపయోగమేమనగా, అది క్రీస్తు తన సంఘమునకు భూమి మీద పశ్చాత్తాపులైన పాపుల యొక్క పాపములను క్షమించుటకును, పశ్చాత్తాపము పొందని ప్రజలకు పశ్చాత్తాపము పొందనంతవరకు పాపక్షమాపణ ఇవ్వకుండ తిరస్కరించుటకు ప్రభువు ఇచ్చిన తన ప్రత్యేక అధికారమును హక్కునై యున్నది.

**దీనిని గూర్చి ఎక్కడ వ్రాయబడియున్నది?**
**(Where is this written?)**

పరిశుద్ధుడైన యోహాను, తన సువార్త 20వ అధ్యాయమునందు "యేసు వారి మీద ఊది - పరిశుద్ధాత్మను పొందుడి. మీరు ఎవరి పాపములు క్షమింతురో అవి వారికి క్షమింపబడును; మీరు ఎవరి పాపములు నిలిచియుండనిత్తురో అవి నిలిచియుండునని వారితో చెప్పెను" అని వ్రాసెను. (యోహాను 20:22-23)

### 2. క్రైస్తవ సంఘము పరలోకపు తాళపు చెవులను ఏ విధముగా ఉపయోగించును?

**(How does a Christian congregation use the Keys?)**

క్రైస్తవ సంఘము తమ సంఘములో క్రమముగా సేవకై పిలువబడిన పాస్టరుగారితో, క్రీస్తు ఆజ్ఞ ప్రకారము, పరలోకపు తాళపు చెవులను ఈ విధముగా ఉపయోగించును, ఎవరైతే వారి పాపమును బట్టి పశ్చాత్తాపపడి వాటిని దిద్దుకొనుటకు యిష్టపడుదురో వారిని క్షమించుచు, పశ్చాత్తాపపడని వారిని వారు పశ్చాత్తాపము పొందు నిమిత్తము తమ సంఘమునుండి తొలగించును. ఇది జరిగినప్పుడు, మన ప్రియప్రభువైన క్రీస్తు తనంతట తానే మనకు ఆ ప్రకారము జరిగించినట్లు, ఇది పరలోకమందు కూడ నిక్కమైనదని మనము నమ్ముచున్నాము.

**దీనిని గూర్చి ఎక్కడ వ్రాయబడియున్నది?**

**(Where is this written?)**

పరిశుద్ధుడైన మత్తయి సువార్త 18వ అధ్యాయమునందు "భూమిమీద మీరు వేటిని బంధితురో, అవి పరలోకమందును బంధింపబడును; భూమిమీద మీరు వేటిని విప్పుదురో, అవి పరలోకమందును విప్పబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని యేసు చెప్పెను. మత్తయి 18:18

## B. ఒప్పుకోలు - Confession

## 1. ఒప్పుకోలు అనగా నేమి?

**(What is Confession?)**

ఒప్పుకోలు రెండు భాగములు కలిగియున్నది. మొదటిది మనము మన పాపములను ఒప్పుకొందుము, రెండవది మన పాపములు పరలోకమందున్న దేవుని ఎదుట క్షమింపబడియున్నవని దీనిని ఎన్నడును సందేహింపక దృఢముగా నమ్ముచు, పాపక్షమాపణను దేవుని నుండే పొందినట్లు పాస్టరుగారి నుండి పొందెదము.

## 2. మనము ఏయే పాపములను ఒప్పుకొనవలెను?

**(What sins should we confess?)**

దేవుని ఎదుట మన పాపములన్నింటి యొక్క అపరాధములను ఒప్పుకొనవలెను. మనము తెలియక చేసిన వాటిని కూడా ప్రభువు ప్రార్థనలో అడుగు విధముగా ఒప్పుకొనవలెను. గాని పాస్టరుగారి ఎదుట మనకు తెలిసిన మరియు హృదయములో బాధపడుచున్న పాపములను గూర్చి ఒప్పుకొనవలెను.

## 3. ఈ పాపములను మనము ఎట్లు గుర్తించగలము?

**(Which sins are these?)**

పది ఆజ్ఞల ప్రకారము జీవితములో నీకు ఏ స్థానమున్నదో గమనించుము. నీవు తండ్రివా, తల్లివా, కుమారుడవా, కుమార్తెవా, ఉద్యోగివా లేక యజమానివా? నీవు అవిధేయుడవుగానో, నమ్మకములేనివాడవుగానో, సోమరిగానో నున్నావా? మాటద్వారాగాని, క్రియద్వారాగాని నీవు ఎవరినైనా గాయపరచినావా? అవినీతిగానైనను, అజాగ్రత్తగానైనను, వృధా పుచ్చుటవలననైనను మరియే విధముగానైనను నీవు తప్పు చేసితివా?

## 4. పశ్చాత్తాప్తుడైన పాపికి పాస్టరుగారు పాపక్షమాపణ ఎట్లు ప్రకటించి ఆదరణనియ్యగలడు?

**(What will a fellow Christian say to someone who has confessed his or her sins?)**

“మన ప్రభువైన యేసుక్రీస్తు ఇచ్చిన ఆజ్ఞనుబట్టి, తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామమున నీపాపములను క్షమించుచున్నాను. ఆమేన్.” అని పాస్టరుగారు చెప్పుట ద్వారా ఆదరణ నిచ్చును.

